శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ జిల్లా ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని దయతో విఘ్నాలన్ని తొలగి, ఆయురారోగ్యాలతో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రజలు గణేష్ ఉత్సవాలను ఆనందోత్సాహలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ సూచించారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీసులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని నెల్లూరు పార్లవమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు ఆకాంక్షించారు. శనివారం వినాయక చవితి సందర్భంగా ప్రజలను, కూటమి నాయకులకు, కార్యకర్తలకు వినాయ చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు తలపెట్టే ప్రతికార్యం బొజ్జ గణపయ్య ఆశీర్వాదంతో విజయవంతం కావాలని, పండుగను కుటఉంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరారు.

## లక్షమందికి ఉపాధీ కల్పించడమే లక్ష్యం



**సంగం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** సంగం గ్రామంలో ఉపాధిహామి పనులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పరిశీలించారు. కూలీలతో మాట్లాడారు. ప్రతి రోజు జిల్లాలో లక్షమందికి ఉపాధీహామి పనులు కల్పించడమే లక్ష్యంగా ఉపాధీహామి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. అలాగే గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని తనీఖి చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. చెత్తకేంద్రంలో వానపాములు వదిలిపెట్టారు. వానపాముల ఎరువు తయారు చేసి దాని ద్వారా పంచాయితీలు ఆర్ధికంగా బలోపేతం కావాలని అన్నారు. పంచాయితీల జనరల్ ఫండ్, 15 వ ఆర్దిక సంఘం నిదులను వినియోగించి జిల్లాలోని మేజర్ పంచాయితీలలో ఎస్‌డబ్లూపిసి ( చెత్త నుండి సంపద తయారీ కేంద్రం షెడ్లను ) వినియోగంలోకి తీసుకొని రావడానికి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. మట్టి పనులకు ఎటువంటి ఇబ్బందులు లేవని అన్నారు. ఈకార్యక్రమంలో డిపిఓ సుష్మితారెడ్డి, తహసిల్దారు సోమ్లానాయక్, ఇన్‌చార్జి ఎంపిడిఓ అప్పాజి పలువురు అధికారులున్నారు.

## వరద ప్రాంతాలలో ప్రణాళికబద్దంగా పారిశుద్ధ్య నిర్వహణ పనులు : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** వరదముంపుక గురైన విజయవాడలో ప్రణాళికాబద్దంగా పారిశుద్ధ్య నిర్వహణ పనులను ప్రత్యేక కార్మిక బృందాలతో చేయిస్తున్నామని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణల ఆదేశాల మేరకు విజయవాడలోని 61వ డివిజను శారదా స్కూల్ ప్రాంతం, శాంతి నగర్ ప్రశాంతినగర్, వాంబే కాలనీ హెచ్ బ్లాక్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ నేతృత్వంలో శుక్రవారం కొనసాగించారు. డివిజన్ పరిధిలో కేటాయించిన అన్ని ప్రాంతాల్లో ప్రణాళికబద్ధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు వహిస్తున్నామని కమిషనర్ తెలిపారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు : మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** నెల్లూరు నగర ప్రజలకి వినాయక చవితి శుభాకాంక్షలు శుక్రవారం ఒక ప్రకటనలో మేయర్ స్రవంతి జయవర్ధన్ తెలియజేసారు. ప్రజలు చేసే ప్రతి కార్యక్రమాలకు ఆ వినాయకుడి ఆశీస్సులతో విజయం సాధించాలని, మీరందరు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు.

## పాఠశాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు చేపట్టాలి



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు , విద్యార్థులు కలిసి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు చేపట్టేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. స్థానిక పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచి ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలనే సూచనలు కూడా ఉపాధ్యాయులు అందించాలన్నారు. దీని వలన పాఠశాలలు పూర్తిగా పచ్చదనం, పరిశుభ్రతతో విలసిల్లుతాయన్నారు. ముఖ్యంగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంటజిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడు ఎంపీడీవో శ్రీహరి, పంచాయతీ రాజ్ , ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు పరమేశ్వరలింగం, జగదీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి, మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఫిజికల్ డైరెక్టర్ దేవిక, పీఈటీ వెంకటసుబ్బమ్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ ప్రజలందరికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి శుక్రవారం వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశా రు. మన మొదటి పూజలన్ని విఘ్నాలు తొలగించే వినాయకుడికే చేస్తామన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు చేపట్టే ప్రతి పని సంపూర్ణంగా విజయవంతం కావాలని దేవుడ్ని ప్రార్ధిస్తున్నానని తెలిపారు. ఎంతో ఆనందోత్సాహలతో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** నియోజకవర్గం ప్రజలకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పవిత్రమైన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు సుఖశాంతులతో, అష్టైశ్వర్యా లతో, సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆదిదేవుడు శ్రీ విఘ్నేశ్వరస్వామిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా నని రూరల్ వైసిపి ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల పక్షాన పోరాడే అధిక శక్తిని ఇవ్వాలని, 2029 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అఖండ విజయం సాధించాలని ఆదిదేవుడైన శ్రీశ్రీశ్రీ విఘ్నేశ్వరుడును ప్రార్ధిస్తున్నానని మాజీ ఎంపి ఆదాల తెలిపారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే మనందరి బాధ్యత



**గుడ్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** ప్రజల సమస్యల పరిష్కారమే మనందరి బాధ్యత అని ప్రజల కోసం నిర్వహిస్తున్న విధులను సక్రమంగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ స్వర్ణ ఇతర రెవెన్యూ అధికారులు, ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మండల పరిధిలో భూ సమస్యలు సత్వరమే పరిష్కరించాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల అర్జీలను వెంటనే విచారణ జరిపి పరిష్కరించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రజల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు



**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** పెన్నా బ్రిడ్జి వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను జిల్లా ఎస్పి కృష్ణకాంత్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల రద్దీకి అనుగుణంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు, బారికేడ్ల ఏర్పాటు, వాహనాల రాకపోకలపై ఆరా తీసిన ఎస్పి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రించాలని, ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని ఆదేశించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా వినాయక విగ్రహాలను ఎత్తే భారీ క్రేన్లను దానికి సంబంధించిన డ్రైవర్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి, చిన్నబజార్, నవాబ్ పేట, సంతపేట సిఐ, నార్త్, సౌత్ ట్రాఫిక్, సిఐ పాల్గొన్నారు.

## ఏఎస్‌పేటలో కలెక్టర్ పర్యటన : దర్గాలో కలెక్టర్ ప్రత్యేక ప్రార్ధనలు



**అనుమసముద్రంపేట, సెప్టెంబర్6ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పర్యటించారు. ముందుగా మండలంలోని జమ్మవరం గ్రామంలో ఉపాది హామీ పనులను పరిశీలించి కూలీలతో మాటాల్డఆరు. అక్కడ ఇనుండి మండల కేంద్రమైన ఏఎస్‌పేటకు చేరుకున్న కలెక్టర్ స్థానికంగా ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ సయ్యద్ ఖాజా నాయబ్‌రసూల్ వారి దర్గాను దర్శించుకున్నారు. కలెక్టర్‌ను దర్గా ఇఓ షేక్ మహ్మద్ హుసేన్ ప్రత్యేక దర్శనం చేయించారు. ఈనెలలో జరగనున్న గంథమహోత్సవ కార్యక్రమాల వివరాలను ఇఓ కలెక్టర్‌కు వివరించారు. గంథం ఉత్సవానికి దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం తెల్లపాడులో నిర్మాణంలో ఉన్న కాలనీలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే చెత్త సంపద కేంద్రాన్ని పరిశీఇంచారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట ఆలదుతూ జిల్లాలో రోజుకు లక్షమందికి ఉపాది హామీ కింద పనులు కల్పించడం లక్ష్యంగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పంచాయతీల జనరల్‌ఫండ్ 15వ ఆర్థిక సంఘ నిధులను వినియోగించి జిల్లాలోని మేజర్ పంచాయతీల్లో ఎస్‌డబ్ల్యు పిసి చెత్త నుండి సంపద తయారీ కేంద్రం షెడ్లను పూర్తిగా ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంట డిపిఓ సుస్మిత, డ్వామా పిడి శ్రీనివాసులు, తహసిల్దార్ రామకృష్ణ, ఎంపిడిఓ శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ షేక్ జిలానీబాషా, మండల ప్రత్యేకాధికారి సతీష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి యస్దాని బాషా తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసులో నిందితుల అరెస్టు



**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** ఇటీవల స్థానిక ముత్యాలపాలెంలో హత్యకు గురైన మలింగే ఫాల్ కేసులో ముద్దాయిలను బాలాజీ నగర్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శుక్రవారం నగర డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు మృతుడు మలింగే ఫాల్‌కు చెందిన వ్యక్తి గత కొంతకాలంగా స్థానిక ముత్యాలపాలెంలో నివాసం ఉంటున్నాడు. ఫాల్ బోగోలుకి చెందిన ప్రభు సాయి, నగరంలోని రాజీవ్ స్వగృహ కల్పకు చెందిన జయ ప్రకాష్ అలియాస్ జయలు నెల్లూరులో చిన్న చిన్న సెటిల్మెంట్లు చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుండేవారు. ఈ క్రమంలో జయప్రకాష్‌కు, పౌలుకు మధ్య సెటిల్మెంట్లలో వచ్చే నగదు పంపిణీలో విభేదాలు తలెత్తాయి. దీంతో జయప్రకాష్‌ని చంపేస్తానని పౌలు బెదిరించాడు. ఈ విషయాన్ని ప్రభు సాయి దృష్టికి జయప్రకాష్ తీసుకుపోగా అతను చంపక ముందే మీరే అతన్ని తీసుకుపోగా అతన్ని చంపేయమంటూ ప్రోత్సహించారు. దీంతో సమయం కోసం ఎదురుచూసిన జయప్రకాష్ తన కనుపర్తిపాడుకు చెందిన చెముదుగుంట రవికిరణ్, వెలగ చెట్టు సంఘానికి చెందిన బుద్దుడు సురేష్, రామలింగాపురంకు చెందిన గడి వెంకట దుర్గాప్రసాదులతో కలిసి ఈ నెల 2వ తేది అర్ధరాత్రి పౌలు ఇంటి వద్ద కాపలా కాసారు. అర్ధరాత్రి ఒంటరిగా ఇంటికి వెళ్తున్న పౌలు పై నలుగురు కత్తులతో విచక్షణారహితంగా దాడి చేసి హతమార్చారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బాలాజీ నగర్ సిఐ సాంబశివరావు తన సిబ్బందితో కలిసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులను బాలాజీ నగర్ స్టేషన్ పరిధిలో అదుపులోకి తీసుకొని నేరానికి ఉపయోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చేధించడంలో ప్రతిభ కనపరిచిన సిఐ సాంబశివరావు, ఎస్ఐ విజయ్, శ్రీనివాస్‌లతో పాటు వారి సిబ్బందిని జిల్లా ఎస్పి కృష్ణకాంత్ అభినందించారు.

## వికసిత్ భారత్ లక్ష్యం కోసం ప్రతి ఒక్కరు బిజెపిలో సభ్యులుగా చేరాలి

### బిజెపి రాష్ట్ర నేత కందుకూరి వెంకట సత్యనారాయణ



**కావలి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** వికసిత్ భారత్ లక్ష్యం కోసం ప్రతి ఒక్కరు బిజెపిలో సభ్యులుగా చేరాలని బిజెపి రాష్ట్ర సహ కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం కావలి నమస్కార్ సమావేశ మందిరంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం అధ్యక్షతన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కందుకూరి మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ సిద్దాంతాలతో కూడిన కార్యకర్తల పార్టీ అని తెలిపారు. ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతామన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలు సిద్దాంతాలు, క్రమశిక్షణతో కూడిన భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకోవాలన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. కావలి నియోజకవర్గంలో బిజెపి సభ్యత్వాలు రాష్ట్రంలోనే అన్ని నియోజకవర్గాల కంటే ఎక్కువుగా నమోదు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కావలి కనకపట్నం కావాలంటే అందరు బిజెపి సభ్యత్వం పొందాలన్నారు. కావలి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ నెల 13న ముంబాయిలో జరిగే ఫారెన్ ట్రేడ్ సమావేశంలో పాల్గొంటానన్నారు. గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా కోలుకోలేనంతగా దెబ్బతినిందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. నూతన పారిశ్రామికవేత్తలను తయారు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మొదటి స్థానంలో వుండే బిజెపి కృషి చేస్తుందన్నారు. కావలి నియోజకవర్గంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కోసం బిజెపి కట్టుబడి వుందన్నారు. రామాయపట్నం పోర్టు, దగదర్తి విమానాశ్రయం, బిట్రగుంట రైల్వే అభివృద్ధితో కావలి కనకపట్నం అవుతుందన్నారు. బిజెపిలో సభ్యులుగా చేరేందుకు 8800002024 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి కుటుంబ సభ్యులుగా సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ ఉపాధ్యక్షుడు కంచర్ల మురళికృష్ణనాయుడు మాట్లాడుతూ వైసిపి పాలన అంతా దోపిడీమయమైందన్నారు. వ్యవసాయ అభివృద్ధికి గండికొట్టిందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ది కుంటుపడిందన్నారు. అయితే ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు నెలలు కావస్తున్నా అధికారులు వైసిపి మత్తులో నుంచి బయటపడలేదని దుయ్యబట్టారు. అధికారులు మనసు మార్చుకుని అభివృద్ధి పాలన సాగించకపోతే ఇబ్బందులపాలవుతారని కంచర్ల తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. ఇకనైనా వ్యవసాయానికి పెద్దపీట వేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో కావలి అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంచిపాక కమల, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, ఉపాధ్యక్షులు కోడూరు మురళీకృష్ణ, కార్యదర్శి సుందరశెట్టి సుజి, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షుడు తూమాటి తిరుపతిస్వామి, పట్టణ కార్యదర్శి ముంగమూరు వెంకటరెడ్డి, రాకేష్, ఇన్నమూరి సుబ్రమణ్యం, గుడిపల్లి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మట్టిగణపతినే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం




**నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** డైకాస్ రోడ్ సెంటర్ కెవిఎస్ పెయింట్ షాప్ నందు సింహపురి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో కెవిఎస్ పెయింట్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ వారి సహకారంతో దాదాపు 200 మట్టి విగ్రహానికి ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిఎస్ పెయింట్స్ డైరెక్టర్ కెకెవిఎస్ ధనుష్ నాయుడు, సింహపురి సోషల్ సర్వీస్ ఫౌండర్ షేక్ నైమతుల్లా, కెవిఎస్ పెయింట్స్ అధినేతలు చంద్రమౌళి, మోహన్, సింహపురి సోషల్ సర్వీస్ సభ్యులు పఠాన్ దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## చవితి శుభాకాంక్షలు తెలిపిన రామనారాయణరెడ్డి



**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త- వైద్యం** రాష్ట్ర ప్రజలందరూ వినియక చవితి పండుగను భక్తిశ్రద్దలతో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకుని రాష్ట్ర ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర అభివృద్ది, పేదల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్న మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి గణనాథుని ఆశీస్సులు మెండుగా ఉండాలని, ఎటువంటి విఘ్నాలు లేకుండా ప్రజలందరూ ఆనందంగా జీవించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఆ విగ్నేశ్వరుడిని ప్రార్ధిస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

## రిటైనింగ్ వాల్‌ని జగన్ నిర్మించాననడం పచ్చి అబద్దం

### వైసీపీ నేతల అక్రమ నిర్మాణాలతో ముంపు

### అబద్దాలు చెప్పడంలో జగన్‌ని మించిపోయిన కాకాణి



**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త- వైద్యం** ఒక పక్క వరదతో ముంపుకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ఎలాంటి సహాయాన్ని అందించకపోగా రిటైనింగ్ వాల్‌ని తాను నిర్మించానని జగన్ చెప్పడం పచ్చి అబద్ధం అని ఇది జగమెరిగిన సత్యం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ధ్వజమెత్తారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం నందు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ వరద బాధితులకు సాయం చేసేందుకు అనుక్షణం శ్రమిస్తున్న కూటమి నేతలు ఒక వైపు ఉంటే, సాయం చేయకపోగా సహాయక చర్యలను విమర్శిస్తూ బురదచల్లే వాళ్లు మరొక వైపు ఉన్నారని రవిచంద్ర వెల్లడించారు. వరదల్లో సర్వం కోల్పోయినా, పీకల్లోతు నీళ్ళలో మునిగినా వారిలో అణువంత ఆత్మస్థైర్యం కూడా చెక్కుచెదరలేదంటే అందుకు కారణం చంద్రబాబేనని చెప్పాడు. 72 గంటల పాటు సమీక్షలు, క్షేత్ర స్థాయి పర్యటనలు అధికార యంత్రాంగంతో పాటు తెలుగుదేశం పార్టీ కూటమి శ్రేణులను అప్రమత్తం చేసి బాధితులను ఆదుకునేందుకు శక్తి వంచన లేకుండా శ్రమించిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. తాను రిటైనింగ్ వాల్ కట్టబట్టే విజయవాడ మిగిలి ఉందనే జగన్ రెడ్డి వ్యాఖ్యలు విని ఒక్క విజయవాడే కాదు రాష్ట్రమే నిర్ఘాంతపోతోందని అన్నారు. బాధితులను ఆదుకోవడం మాని వాల్ దగ్గర నిల్చొని తాను చేయని పనికి సత్కారాలు, సన్మానాలు చేయించుకోవడం ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే చెల్లిందని మండిపడ్డాడు. కృష్ణానది వరద రక్షిత గోడలను (ఫేజ్-1 నిర్మాణాలను) తెలుగుదేశం పార్టీ పూర్తి చేస్తే ,తదనంతరం అధికారంలోకి వచ్చిన జగన్ రెండేళ్ల వరకు ఒక్క మీటరు నిర్మాణం చేపట్టిన పాపాన పోలేదని అన్నారు. బుడమేరు కాలువలో ఆక్రమణలు, మట్టి, ఇసుక, గ్రావెల్ వ్యాపారాలు తప్పితే ఒక లక్ష రూపాయలు అభివృద్ధి పనులను చేసినట్టు వైసీపీ నేతలు చూపగలరా..? అని అన్నారు. ఏబీఎన్ రాధాకృష్ణ పవర్ ప్రాజెక్టు వల్ల అడ్డంకులు ఏర్పడి వరదలు వచ్చాయనే దుష్ప్రచారం చేస్తున్నారు. ఎవరి ప్రభుత్వ హయాంలో వాటికి అనుమతులు ఎలా ఇచ్చారో వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జలయజ్ఞం, భూయజ్ఞం, ఐరన్ ఓర్ గనులలో చేస్తున్న దోపిడిపై పోరాడుతున్న రాధాకృష్ణను బెదిరించేందుకు పవర్ ప్లాంట్ ఎన్ఓసీ రద్దు చేయాలని నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రయత్నించాడని బీ తెలిపాడు. 2009లో 25 లక్షల క్యూసెక్కుల వరదనీరు వస్తే నియంత్రించారని విషపు వ్రాతలు వ్రాయిస్తున్నారు. కృష్ణా బ్యారేజ్ ఏర్పడ్డాక ఏనాడైనా అంతటి వరద వచ్చిందా అని అన్నారు. బుడమేరు కాలువలో 75 వేల క్యూసెక్కుల వరద నీరు ను తాము నియంత్రించామని, 50 వేల క్యూసెక్కుల వరద నీరును టీడీపీ ప్రభుత్వం నియంత్రించలేకపోతోందని రోత వ్రాతలు వ్రాస్తున్నారని అన్నారు. వైఎస్సార్ హయాంలో(2009)లో బుడమేరుకు 75 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని, నాడు వ్రాసిన జగన్ పత్రికను అడుగుతున్నా.. మీరు ఆరోపిస్తున్న పవర్ ప్లాంట్ అప్పటికే ఉందా..?లేక టీడీపీ హయాంలో కొత్తగా ఇప్పుడు వచ్చిందా అని రవిచంద్ర నిలదీశాడు. అధికార యంత్రాంగం, టీడీపీ శ్రేణులు చేరుకోలేని ప్రాంతాలకు దేశంలోనే మొట్టమొదటిసారిగా డ్రోన్ల ద్వారా ఆహారం పంపిణీ చేపట్టిన దార్శనికుడు చంద్రబాబు అని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కొనియాడారు. వరదలకు కారణం గేట్లు ఎత్తడమే అని, ఒక సారి ఎత్తకపోవడమేనని ఇంకోసారి ఇష్టమొచ్చినట్లు ముఖ్యమంత్రిపై సొంత మీడియాలో విష ప్రచారం చేస్తున్నారని బీద విమర్శించారు. జగన్ నుండి మేము అభినందనలు ఆశించడం లేదు. ప్రజలు మనోధైర్యం కోల్పోయి, భయభ్రాంతులకు గురి అయ్యేలా విమర్శలు చేయకుండా ఉంటే చాలన్నారు. సొంత జిల్లా, అన్ని విధాలా ఆదుకున్న ప్రాంతంలోని అన్నమయ్య డ్యాంకు నష్టం జరిగితే జగన్ పట్టించుకున్నారా..? పరదాలు కట్టుకుని డ్యామ్ పర్యటనకు వెళ్లిన జగన్‌కు చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. 2019 గోదావరి వరదల్లో 125 గ్రామాల ప్రజలు ఊళ్ళు ఖాళీ చేసి కొండలు, గుట్టలు ఎక్కి ప్రాణాలు దక్కించుకున్నారు. వారి పట్ల నాడు జగన్‌మోహన్‌రెడ్డి చేసిన నిర్లక్ష్యం మరచిపోగలమా అని ప్రశ్నించారు. ఆహారం దొరక్క ప్రజలు అల్లాడిపోతుంటే 19 రోజుల తర్వాత తీరిగ్గా వెళ్లిన ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. రెండో రోజు సహాయక చర్యలను టీడీపీ శ్రేణులు ప్రారంభిస్తే ముఖ్యమంత్రి హోదాలో విమర్శలు చేసిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని మండిపడ్డారు. నాటి వైసీపీ ప్రభుత్వం ట్రాక్టర్లను మనుషులపై తొక్కించి చంపేందుకు వాడితే నేటి టీడీపీ ప్రభుత్వం మనుషులను వరదల నుండి రక్షించేందుకు ఆహారం అందించేందుకు వినియోగిస్తున్నారని అన్నారు. ఐదేళ్లపాటు టీడీపీ నేతలను, ప్రతిపక్ష నేతలను వేదించడానికే పోలీసులు పరిమితం అయ్యారు. నేడు అదే పోలీసులు బాధ్యతాయుతంగా వరద బాధితులను చంటి పిల్లలను కాపాడుతున్నారని తెలిపారు. నాటి వైసీపీ ప్రభుత్వం టీడీపీ నేతల ఇళ్లు, గోడలు దూకడానికి, హీరోయిన్ల ఇళ్లలోకి చొరబడి కిడ్నాప్‌లు చేసేందుకు దాచిపెట్టి వేదించేందుకు పోలీసుల్నివినియోగించిందన్నారు. 5 ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క ప్రాజెక్టులో అయినా ఒక్క గేట్ నిర్మాణం గాని, కనీసం గ్రీజు పూసిన పాపాన కాని జగన్‌రెడ్డి పోలేదన్నారు. ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకూడదనే ఉద్దేశంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు అహర్నిశలు శ్రమిస్తుంటే జగన్‌మోహన్ రెడ్డి మాత్రం ఒక్క శవం దొరక్క పోతుందా..? అని ఎదురు చూస్తున్నారని ఎద్దేవ చేశారు. హుదూద్ తుఫాన్ అయినా నేటి వరదలైనా విపత్తుల నిర్వహణ, సాయంలో దేశానికే రోల్ మోడల్ చంద్రబాబు. విపత్తు సమయంలో ప్రజల్లోకి వచ్చినసందర్భం మీకు ఒక్కటైనా జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రశ్నించారు.

## మట్టి వినాయకుడి విగ్రహాలు పంపిణి



**కలువాయి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడి విగ్రహాలకు పూజలు నిర్వహి ంచి , ఎటువంటి అవాంచ నీయ సంఘటనలు జరగకు ండా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించాలని కలువాయి ఎస్ఐ సుమన్ తెలిపారు.రాష్ట్ర డిప్యూటీ సిఎం జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పార్టీ జిల్లా నాయకులు నాగిశెట్టి మురళీకృష్ణ సౌజన్యంతో మండల జనసేన నాయకుల ఆద్వర్యంలో కలువాయి ఎస్ఐ సుమన్ చేతుల మీదుగా శుక్రవారం కలువాయిలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో జనసేన మండలాద్యక్షులు పెరం కొండ మనోహర్, నాయకులు, మాలే హరిప్రసాద్, సొసర్ల శ్రీహరి, గ్రంది .సురేష్‌బాబు .సుంకు రామకిషోర్,శ్రీరాం నాగయ్య,టిడిపినాయకులు చల్లా శివారెడ్డి, తేజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి మహీధర్‌రెడ్డి



**కందుకూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** వినాయక చవితి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసుకుని పండుగను జరుపుకోవాలని తద్వారా పర్యావరణానిన కాపాడుకోగలుగుతారని తెలిపారు. మీరు మీ కుటుంబ సభ్యులు చేసే ప్రతి కార్యం ఆ వినాయకుడు ఆశీస్సులతో విజయాలు చేకూరాలని ప్రజలు అందరూ ఆనందంగా సుఖ సంతోషాలతో భోగ భాగ్యాలతోటి ఆయురారోగ్యాలతోటి ఉండాలని ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉండాలన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జి



**కందుకూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** పార్వతీ పరమేశ్వర తనయుడు, గణనాధుడు,వినాయకుని జన్మదినోత్సవం వినాయక చవితి సందర్భంగా కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలను నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూద న్‌యాదవ్ తెలియజేశారు. భాద్రపద శుక్లపక్ష చవితి రోజున పార్వతీ తనయుడు అనుగ్రహం పొందితే అన్ని కార్యాలు విజయవంతంగా జరుగుతాయని అన్నారు. గణనాధుని ముందుగా పూజించితే ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు ఉండవని అందరూ వినాయక చవితి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వేముల గోపాల్‌రావు



**లింగసముద్రం(కందుకూరు), సెప్టెంబర్6, ప్రభాతవార్త :** ఇటీవల బదిలీపై లింగసముద్రం తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సీతామహాలక్ష్మీని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేముల గోపాలరావు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు బుకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని వివిధ అంశాల మీద తహశీల్దార్‌తో వేముల గోపాలరావు చర్చించారు. ఈయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు అర్ధాకుల వెంకటేశ్వర్లు(బాబు), అంగులూరి కొండయ్య, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై మహ్మద్ సుభానిని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు



**లింగసముద్రం(కందుకూరు), సెప్టెంబర్ 6 ,ప్రభాతవార్త :** లింగసముద్రం ఎస్సైగా విధు ల్లో చేరిన మహమ్మద్ సుభా నిని తెలుగుదేశం పార్టీ నాయ కులు శుక్రవారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. లింగసము ద్రం తెలుగుదేశం పార్టీ నాయకులు అడపా కృష్ణ, అడపా నరసయ్య, మక్కెన మల్లికార్జున ఎస్సైని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజారు.

## శ్రీఅయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ



**కందుకూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా కందుకూ రు పట్టణంలో కనిగిరి రోడ్డు నందు ఉన్న నలబోతుల మురళి అరటికాయల షాపు వద్ద శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా గురు స్వామి కేవీస్ వెంకటేశ్వర్లుమాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించడం వలన పర్యావరణానికి ఎంతో మేలు అని అన్నారు. ఎంత వినాయకుడిని పూజించామని కాదు, ఎంత భక్తితో పూజించామని ఆయన అన్నారు. శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు నల్లబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, దాసరి శ్రీను, స్వామి, చక్కా వెంకట కేశవరావు, అప్పల మధు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర హైస్కూల్‌లో విద్యార్థులకు వినాయక మట్టి విగ్రహాల తయారి పోటీలు

**మనుబోలు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో వినాయక మట్టి విగ్రహాల పైన అవగాహన కల్పించేందుకు ఇన్‌ఛార్జీ హెచ్‌ఎం ఎం.రాధయ్య ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జువాలజీ టీచర్ కోటేశ్వరరావు సూచనల మేరకు విద్యార్థి దశ నుండే వినాయక మట్టి విగ్రహాలపైన అవగాహన, ప్లాస్టర్ఆఫ్ పారిస్ బొమ్మలతో వచ్చే ఇబ్బందులు ఈ మట్టి విగ్రహాల తయారీ లక్ష్యమని టీచర్లు భావించారు. ఈ ప్రయత్నంలో 8 తరగతులకు చెందిన విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారీ పోటీ పట్టారు. ఒక్కో క్లాస్‌లో ముగ్గురు విద్యార్థులు చేసిన ప్రతిమలను గుర్తించారు. 24 మంది విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమం సందడిగా నిర్వహించారు. రాష్ట్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ తరహా పోటీలు పెట్టడం మనుబోలు హైస్కూల్‌లోనే జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్లు వై.కోటేశ్వరరావు, బలరామయ్య బహుమతులు అందజేశారు.

## వక్ఫ్ చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలి ముత్తుకూరు ముస్లిం మైనారిటీస్



**ముత్తుకూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** మత స్వేచ్ఛకు విరుద్ధంగా ఉన్న వక్ఫ్ చట్ట సవరణలను ఉపసం హరించు కోవాల్సిందేనని ముత్తుకూ రులోని మూడు మసీదు కమిటీ ల ఆధ్వర్యంలో మండల తహ శీల్దార్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముత్తుకూరులోని పెద్ద మసీదు నుండి ర్యాలీగా బయలుదేరి మండల ఆఫీస్ వరకు రావడం జరిగింది. అనంతరం ముస్లిం మైనారిటీలను ఉద్దేశించి మైనారిటీ నాయకులు షఫీ ఉల్లా మాట్లాడుతూ వక్ఫ్ చట్ట సవరణ వలన మైనారిటీలందరూ అభద్రతా భావంతో ఉన్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభద్రతా భావాలను తొలగించాల్సిన అవసరం ఉందని దాని కోసం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలపై గత పది సంవత్సరాల నుంచి ముస్లింలపై హిజాబ్, హలాల్ తినే తిండి, కట్టుకునే బట్ట ఇలా ప్రతిదానిపైన కూడా కేంద్ర ప్రభుత్వం వివిధ రూపాలుగా దాడులు సాగిస్తుందని ఇప్పుడు వక్ఫ్ చట్ట సవరణలు తీసుకువచ్చి మసీదుల నిర్వహణల కోసం పెద్దలు ఇచ్చిన భూములను కూడా బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు లాగేసుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛకు విరుద్ధంగా ఈ బిల్లు ఉన్నదని వీటిని తక్షణం ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు మహబూబ్ భాషా, మసీదు కమిటీల సభ్యులు మన్నాన్, మౌలానా సనవుల్లా, అబ్దుల్ కరీం, ఫరీద్, జన్నత్ హుస్సేన్, ఫయాజ్, ఖాజా, ఇందాదుల్ల, అతావుల్లా, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి మునగపాటి సుబ్బరాజు మృతి తీరని లోటు

**అనంతసాగరం, సెప్టెంబర్6ప్రభాతవార్త:** అనంతసాగరం మండల తెలుగు దేశంపార్టీ సీనియర్ నాయకులు , మాజీమండలాధ్యక్షులు మునగ పాటి వెంకటసుబ్బరాజు అనారోగ్యంతో మృతిచెందడం పట్ల రాష్ట్ర దేవాదాయ , ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతసాగరం మండలంలో తెలుగుదేశంపార్టీకి క్రియాశీలకంగా పనిచేసిన వెంకటసుబ్బరాజు మృతి పార్టీకి తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాధించాలని కోరుకుంటున్నట్లు విజయవాడనుండి మంత్రి ఆనం తెలిపారు.

## వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు



**కందుకూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** పార్వతీ పరమేశ్వర తనయుడు, గణనాధుడు,వినాయకుని జన్మదినోత్సవం వినాయక చవితి సందర్భంగా కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలను ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు తెలియజేశారు. భాద్రపద శుక్లపక్ష చవితి రోజున పార్వతీ తనయుడు అనుగ్రహం పొందితే అన్ని కార్యాలు విజయవంతంగా జరుగుతాయని అన్నారు. గణనాధుని ముందుగా పూజించితే ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు ఉండవని అందరూ వినాయక చవితి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## వినాయక చవితి జరుపుకోవడానికి సిద్ధమైన పల్లెలు



**మనుబోలు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**ఎట్టకేలకు వినాయక చవితి వచ్చేసింది. వినాయక చవితికి ఎదురు చూసిన ప్రజలకు శనివారం పండుగ జరిపేందుకు అందరూ సిద్దమయ్యారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల్లో వినాయక చవితి పండుగ నుండే సందడి మొదలవుతుంది. ఒకప్పుడు దసరా జరుపుకునే వాళ్ళు ఇప్పుడు వినాయక చవితిని అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. వినాయక చవితికి చందాలు ఇవ్వడానికి కూడా జనాలు ముందుకు వస్తుండటంతో ఈ పండుగకు ఎక్కడా లేని ఆదరణ పెరిగింది. ఈ ఏడాది విజయవాడలో కృష్ణానది వరద ముంపు వల్ల ప్రభుత్వం బాధితులను ఆదుకునేందుకు దృష్టి పెట్టింది. అనేక సంస్థలు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు విజయవాడ వైపు దృష్టి సారించారు. అక్కడ వరద బాధితులు విలవిళలాడుతుంటే ఇక్కడ వినాయక చవితి జరుపుకోవడానికి కొందరు అసంతృప్తితో ఉన్నారు. ప్లాస్టర్ఆఫ్ పారిస్ బొమ్మలు వద్దు మట్టి బొమ్మలు ముద్దంటూ పల్లెలో వాట్సప్‌ల్లో మెసేజ్‌లు మొదలయ్యాయి. ఇప్పటికే గ్రామాల్లో వినాయక ప్రతిమలు చేరుకున్నాయి. ఒక్కో కూడలిలో ఒక్కో స్థాయి వినాయక బొమ్మలు పెట్టేందుకు నిర్వాహకులు పోటీ పడుతున్నారు. శనివారం ఉదయం నుండే వినాయక బొమ్మలు అమ్మేందుకు వ్యాపారస్తులు సిద్ధమయ్యారు. ఏడాదికి ఒక సారి వచ్చే వినాయక పండుగ బాలురకు, విద్యార్థులకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. వినాయక చవితి పండుగ జరుపుకోవడం అనుభూతి కలుగుతుంది.

## వినాయకచవితి విగ్రహాలకు ఎర్రా బ్రహ్మయ్య చేయూత



**వరికుంటపాడు, సెప్టంబర్6, ప్రభాతవార్త:**వినాయకచవితి సందర్భంగ మండల ంలో అన్ని గ్రామాలలో ఏర్పాటుచేస్తున్న వినాయక విగ్రహాలకు ప్రముఖ వ్యాపారవేత్త టిడిపి నాయకుడు ఎర్రా చినబ్రహ్మయ్య అందించిన 5వేల నగదు రెండు కేజీల లడ్డులను మండలపార్టీ కన్వీనర్‌చంద్రా మధుసూదన్‌రావు ,జట్‌పిటిసి సభ్యులు రావెళ్ళ నాగేంద్రలు దాత ఎర్రా చిన్నబహ్మయ్యతో కలసి శుక్రవారం మండలపార్టీ కార్యాలయంవద్ద వినాయకచవితి కమిటీలకు అందజేశారు. ఈసందర్భంగ మండలపార్టీ కన్వీనర్ చంద్రా మధుసూదన్‌రావు మాట్లాడుతు వినాయకునిపై మక్కువతో ప్రతి సంవత్సరం ఎర్ర చినబ్రహ్మయ్య వినాయకచవితి పండుగకు దాతృత్వం చేస్తుంటారని కొనియాడారు. ఈసంవత్సరంకూడమండలంలో 93 వినాయక విగ్రహాల ఏర్పాటుకు 5వేల నగదు,రెండు కేజీల లడ్డును అందజేసి మరోమారు తన భక్తిభావాన్ని చాటుకున్నారన్నారు ఈ సమావేశంలో జట్‌పిటిసి రావెళ్ళ నాగేంద్ర మాట్లాడుతు భక్తి భావంతో ఎర్రా బ్రహ్మయ్య చేస్తున్న సేవలు అందరికి ఆదర్శనీయమని రానున్నరోజుల్లో వినాయకుని ఆశీస్సులతో మరిన్ని విగ్రహాల ఏర్పాటులో భాగస్వాములవడంతోపాగటు పదివేల రూపాయల వరకు సాయం చేసేల దేవుడు ఆశీర్వదించాలని కోరారు. ఈసందర్భంగ దాత ఎర్రా చినబ్రహ్మయ్య మాట్లాడుతు ప్రతి ఏట వినాయకునికి ఎంతో కొంత సేవ చేసుకుంటున్నానని అయితే ఈఏడాది రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగ చంద్రబాబునాయుడు,ఉదయగరి శాసనసభ్యునిగ కాకర్ల సురేష్ విజయం సాధించాలని వినాయకునికి మొక్కు కున్నానని ఆయన ఆశీస్సులతో విజయం సాధించడంతో మండలంలో అన్నిమండపాలకు తనవంతు సహాయం అందజేస్తున్నానని అన్నారు. కకర్ల సురేష్ చొరవతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతోపాటు భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. అనంతరం తెలుగుదేశంపార్టీ నాయకులు దాత ఎర్రా చినబ్రహ్మయ్యను శాలువ, పూలమా లలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ ప్రధానకార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్‌యాదవ్,తెలుగుయువత అధ్యక్షుడు మజ్జె లక్ష్మీనారాయణ,క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు నాదెండ్ల రాజేంద్ర,పోకా మహేష్, మండల వైస్ ఎంపిపి దేవనబోయిన మధు,టిడిపి నేతలు గుర్రం గోపి,కామేపల్లి శ్రీనివాసులు,పొదమాధవరావు,లాబాన్,ఆరోన్,కొండల్‌రావు,ఆరెకొండ వెంకట్‌రత్నం,మాధవ్,నూనె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పూజలందుకోను బయలు దేరిన గణనాదులు.



**కలిగిరి, శెప్టంబర్06, ప్రభాతవార్త;**దేవ దేవుళ్లకే ఆదిదేవుడు వినాయకుడు. ఏశుభకార్యం మొదలు పెట్టాలన్నా మొదటచేసేపూజ గణపతి పూజ.గణపతి దేవుని పూజచేస్తే అడ్డంకులు తొలగి అన్నీ శుభాలే జరుగుతాయని మానవుని నమ్మకం. అలాంటి ఆదిదేవుడు, దేవదేవుడు గణపతి దేవునివేడుక వినాయక చవితి నేడు జరుగనుంది.ఈ పండుగకి పిల్లా జెల్లా ముసలీ ముతకా తారతమ్యాలు లేక యువత గంతులేస్తూ సాగే పండుగ వినాయకచవితి. అలా ంటి పండుగనేడు జరుగ నుంది. ఈపండుగకు ప్రతి ఇంటిలోనూ, ప్రతి కార్యా లయంలోనూ, ప్రతి వీదిలోనూ వాడ వాడలా యువత ఉత్సాహంతో పండుగ జరుపుతుండగా అన్నికులాలు మతాలు వర్గ విబేదాలు మరచి ఈ పండుగను ఆనందాల మధ్య జరుపుకుంటారు. 101పత్రిని పెట్టి మామిడాకుల తోర ణాలు,అరటి చెట్ల మండపాలు, మంగల మేళతాళులు, డప్పు వాయిద్యా లతో, రంగులు చల్లుకుంటూ, సాంసీతిక కార్యక్రమాలు, అన్నదానాలుఅబబ్బ ఒకటేంటి. ఎన్నిరకాల కళలున్నాయో అన్నీ వినాయక చవితికి చూపించి ఉత్సా హంగా సాగిపోతున్న వినాయక చవితి పండుగ నేడు శనివారంకి శిద్దంగా ఉంది.

## ఉపాది పనులను పర్యవేషించిన మండల అభివృద్ధి అధికారి.



**కలిగిరి, శెప్టంబర్06, ప్రభాతవార్త;**కలిగిరి మండలంలో జరుగుతున్న జాతీయ ఉపాది హామీ పనులను కలిగిరి యంపిడిఓ రంగ సుబ్బరాయుడు శుక్రవారం పర్యవేషిచారు.మండలంలోని అనేక గ్రామాలకు వెళ్లిన యంపిడిఓ అక్కడ పనిచేసే కూలీలతో కలివిడి మాట్లాడారు. ప్రజలకు ఉపయోగపడే పనులచేయాలని ఈసందర్బంగా మండల అధికారి తెలిపారు. మండలంలోని పోలంపాడులో పనిచేస్తున్న కూలీలను కలిగిసిన యంపిడిఓపనులవద్ద కూలీలకు తగు సౌకర్యాలు అందుతున్నాయా. మంచినీరు.కూలీలకు ఎలాంటిఇబ్బందులు కలుగకుంగా చూడాలని, మెజర్మెంట్ విషయంలోక్షేత్ర స్తాయి అధికారులు కచ్చితమైన కొలతలు తీసుకోవాలని ఎక్కడా కూలీలకు ఇబ్బందులు రాకూడదని యంపిడిఓతెలిపారు. ఈయన వెంట ఎపిఓశ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## వినాయక విగ్రహాల వద్ద అతిక్రమిస్తే చర్యలు-ఎస్సై సాయి



**విడవలూరు,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:**వినాయక చవితి వేడుకల్లో భాగంగా వీధుల్లో విగ్రహాలు వద్ద అవాంఛనియ సంఘటనలు జరిగితే కమిటీ సభ్యులు పూర్తిస్థాయిలో బాధ్యులని స్థానిక ఎస్సై సాయి ప్రసాద్ శుక్రవారం వెల్లడించారు. మండల ంలో ఎక్కడైనా వినాయక విగ్రహం ఏర్పాటు చేసుకో వాలంటే ప్రభుత్వా నియమాలతో పాటు అనుమతులు, చాలనాతప్పనిసరిగా చెల్లించా లన్నారు. విగ్రహం అనుమతికి రోజుకి వంద రూపాయలు చొప్పున ఎన్ని రోజుల విగ్రహం ఉంచుతారో అన్ని వందల చెల్లించాలి మైక్ సెట్ లు,డీజే లకు డి.ఎస్పి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.నిమర్జనం రోజు ఉదయం నుండి సాయంత్రం ఆరు వరకు మాత్రమే అనుమతిలో ఉన్నాయి ఎవరైనా అతిక్రమిస్తే వారి పై చర్యలు తీసుకుంటామన్నారు.

## వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కావలి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** విజయవాడలోని వరద బాధితులకు శుక్రవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. కావలి జనసేన పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్ సహకారంతో 350 మందికి ఎమ్మెల్యే చేతుల మీదుగా వరద బాధితులకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు స్వచ్ఛందంగా దాతలు ముందుకు వచ్చి బాధితులకు సహాయం చేస్తూ అండగా నిలవాలన్నారు.విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు పోటీలు పడుతూ దాతృత్వాన్ని చాటిచెప్పాలన్నారు. విజయవాడ 17వ డివిజన్‌లో గత కొన్ని రోజులుగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తిష్టవేసి వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటున్నారు. సహాయ కార్యక్రమాలు చేపడుతూ అందరి మన్ననలు పొందుతున్నారు. జనసేన అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు.

## ఓవెల్ మినర్వా పాఠశాలలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**కావలి,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** కావలి స్థానిక రాజావీదిలో గల ఓవెల్ మినర్వా పాఠశాలలో వినాయక చవితి వేడుక ఘనంగా నిర్వహజంచారు.పాఠశాల ఆవరణలో వినాయకుడు విగ్రహం వుంచి వివిధ రకాల పుష్పాలు,పండ్లు,నైవేద్యాలు సమర్పించి పూజ చేశారు ఈ వేడుకలో విద్యార్థులు వినాయకుని భక్తిపాటలు పాడారు,నృత్యాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఇంటూరి శివయ్య గారు పండుగనుద్దేశించి పిల్లలకు మట్టి విగ్రహాలు ంరశేష్టమని,నిమజ్జన విషయం లో .ఆగ్రత్త వహించాలని అందరూ ఆనందంగా వుండాలని పండుగ విశిష్టతను తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె,శివయ్యగారు ఏ.జి.యం జయదేవ్ గారు,జి.యం మహదేవ్ గారు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోసైటీ సభ్యులు వారి సభ్యత్వాలను పునరుద్దరించుకోవాలి



**రాపూరు, సెప్టంబరు6ప్రభాతవార్త :** సహకార సంఘంలోని సభ్యులు వారి సభ్యత్వాన్ని పునరుద్దరించుకోవాలని ప్రాధమిక సహకార సంఘంరాపూరు పర్సన్ ఇన్‌చార్జ్ మురళీ కృష్ణ యాదవ్ కోరారు. శుక్రవారం రాపూరు సొసైటీలో సాధారణ సమావేశంసొసైటీ సిఇఓ సన్నిబోయిన పెంచల నరసింహం ఆధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో సహకార సంఘాల్లో కంప్యూటరీ కరన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని రైతులకు విరివిరిగా రుణాలు మంజూరు చేస్తామని సహకార బ్యాంకు ద్వారా స్వల్పకాలిక,దీర్ఘకాలిక రుణాలు తక్కువ వడ్డీకే ఇస్తామని చెప్పారు. సోసైటీ ద్వారా రైతులకు ఎరువులు,రుణాలు పంపిణీచేయడం జరుగుతుందన్నారు. సోసైటీలో సభ్యత్వం వున్నవారు రూ.300 సభ్యత్వ రుసుం చెల్లించి వారి ఆధార్‌ఫోన్ నెంబర్ ఇచ్చి సభ్యత్వాన్ని వినియోగంలోకి తెచ్చుకోవాలన్నారు.సొసైటీ సిఇఓ సన్నిబోయిన పెంచల నరసింహంమాట్లాడుతూ సహకార సంఘ:ం ద్వారా రైతులకు అవసరమైన అన్ని సేవలను అందించేందుకు సిద్దంగా వున్నామన్నారు.రైతులు సహకార సంఘం ద్వారా ఇచ్చే రుణాలు, ఎస్.ఏఓ.ఎల్ టీ రుణాలు సకాలంలో ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాపూరు సహకార బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ పరంధామయ్య, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుమాజీ డైరెక్టర్ కె. పెంచలయ్య,పలువురు రైతులు వున్నారు.

## పూజలు కోసం బయలుదేరి గణనాథులు



**ఉదయగిరి,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరిలోని గ్రామీణ ప్రాంతాలకు గణనాథులు పూజలు అందుకోవడానికి బయలుదేరారు.వినాయక చవితి సందర్భంగా ఉదయగిరి ట్యాంకు బండిమీద వారం రోజుల నుండి వెలిసి ఉన్న గణనాథులు రేపటి పండుగ కోసం నేటి సాయంత్రం నుండి కోలాహాలాల మధ్య బయలుదేరి వెళ్లారు.భక్తులు ట్రాక్టర్లు లాంటి వెహికల్ తీసుకొచ్చి తమ తమ గణనాథులను ఊరేగింపుగా తీసుకెళ్లడానికి ఉత్సాహం చూపించారు.ఏడవ తేదీ నుండి జరిగే వినాయక చవితి కార్యక్రమాలకు ఉదయగిరి మండల ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ప్రభుత్వం సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెట్టిందని



**ఉదయగిరి,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి సర్కిల్ పరిధిలోను విలేకరుల సమావేశాన్ని సిఐ ఎన్ వెంకటరావు ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలకు ప్రత్యేకించి ప్రభుత్వం సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెట్టిందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.7995095880 అనే నెంబర్ కు వాట్సాప్ ద్వారా హాయ్ అని మెసేజ్ చేస్తే గణేష్ ఉత్సవ డాట్ నెట్ అనే వెబ్సైట్ ద్వారా అగ్నిమాపక శాఖ పోలీస్ శాఖ విద్యుత్ శాఖ అన్ని శాఖలకు సంబంధించి అనుమతులు లభిస్తాయని తెలిపారు.దరఖాస్తుకు సంబంధించిన అర్జీదారునికి స్థానిక స్టేషన్ ఎస్హెచ్ఓ కి పర్మిషన్ కోసం దరఖాస్తు వెళ్తుందని వెంటనే వారు ఎన్వోసీ పత్రాన్ని జారీ చేస్తారని తెలిపారు.ఇప్పటివరకు ఉదయగిరి సర్కిల్ పరిధిలో కేవలం 74 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని వినాయక చవితికి తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ అనుముతులు తీసుకోవాలని సీఐ వెంకటరావు సూచించారు.వినాయక చవితికి ప్రత్యేకించి ఉదయగిరి సర్కిల్ పరిధిలోని మండలాలలో బందోబస్తు ఏర్పాట్లను చేశామని గత పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు.అవసరమైతే అదనపు పలకాలను తీసుకొచ్చి శాంతి భద్రతల మధ్య వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు ఆనందంగా జరుపుకునే విధంగా ఏర్పాటు చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.చవితికి సంభందించి ఏర్పాటు చేసే మండపాలలో ఎలాంటి అగ్ని ప్రమాదాలు కచ్చితంగా రాత్రిపూట ఇద్దరు ముగ్గురు అక్కడ ఉండేటట్లుగా ప్రజలు చర్యలు తీసుకోవాలని తెలిపారు.బందోబస్తు కావాలని కోరిన వారికి స్టేషన్ నుండి పోలీసులను ఏర్పాటు చేస్తామని తెలిపారు వినాయక చవితి సందర్భంగా మండపాల్లో ఏర్పాటు చేసే మైక్ సెట్ కు ఒక రోజుకి వంద రూపాయలు ఐదు రోజులకి 500 రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించిందని ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకే మైక్ సెట్ కు పరిమితం ఉందని తెలిపారు.ఎవరికి కూడా ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సౌంబ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని ఆయన సందర్భంగా కోరారు.పండుగ సందర్భంగా డీజే లకు గాని అశ్లీల నృత్యాలకు గానీ బాణాసంచాలకు గాని పర్మిషన్ లేదని తెలిపారు.పోలీస్ విధివిధానాలకు లోబడి ప్రతి ఒక్కరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.అంతేకాకుండా ఈ నెల 14వ తేదీ జరిగే జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కారం అయ్యే ప్రతి కేసును పరిష్కరించుకోవటానికి అవకాశం ఉందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## గొప్ప తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్



**కావలి రూరల్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప వేదాంతి, తత్వవేత్త అని కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు తెలిపారు. స్థానిక కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం కార్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్వాతంత్రం వచ్చిన తర్వాత రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతిగా, ఒక పర్యాయం రాష్ట్రపతిగా పనిచేసి అందరి మన్ననలు పొందారని తెలిపారు. ఆయన ఉత్తమ ఉపాధ్యాయులుగా దేశభక్తి, దైవభక్తి మెండుగా వున్నాయన్నారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులుగా పనిచేసి రిటైర్ అయిన ఆర్.వి.ఎస్.ప్రసాదరావు, అన్నవరం వెంకటేశ్వర్లు, సి.సుధాకర్‌రావు, జి.వరప్రసాద్, కె.రెడ్డెప్ప,జి.చంద్రశేఖర్, అళహరి వెంకటస్వామి, జలదంకి మండలం నుండి బి.రోశయ్యలను దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆకుల రమణయ్య, కార్యదర్శి సాయిరాం, కోశాధికారి అంకయ్య, కార్యవర్గ సభ్యులు రఘురామయ్య, ఆదిశేషులు, శారద, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలతో ర్యాలీ

**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**




మట్టి విగ్రహాలను పెట్టి పర్యా వరణాన్ని కాపాడాలంటు నారాయ ణ పురంలో డాక్టర్ చీదరాల చెన్నయ్య విద్యార్ధులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మట్టి విగ్రహాలను పుష్పాలు, ఫలాలు, నారికేళములు, లతో పూజించి మూడు రోజులు ఉంచుకొని తరువాత నిమజ్జనం చేయాలని తద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు అందరు ఆరోగ్యంగా వుంటారని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయురాలు తుమ్మల కల్పన, పేరెంట్స్ కమీటి చైర్మన్ మోర్ల గోవర్ధన్, నాగమణి, రాజమ్మ,వేణు, తదితరులు పాల్గోన్నారు.

## పోషణ ,పరిశుభ్రతతో పరిపూర్ణమైన ఆరోగ్యం



**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కాళాయకాగోల్లులో పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈకా ర్యక్రమంలో సూపర్‌వైజర్ ఉమా మాట్లాడుతు గర్భవంతులు, బాలింతలు పోషకాహార లోపం వల్ల ఎదురౌతున్న సమస్యలను శాశ్వితంగా దూరం చేసుకోవాడానికి, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న బాల సంజీవిని పోషణా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.వెయ్యి రోజులు (గోల్డన్ డేస్) పోషణ నియమాలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా గర్భవతులు, బాలింతలు , చిన్నారుల్లో ఎదురౌతున్న పోషకాహార లోపం వల్ల రక్తహీనత, మానసిక,శారీరక ఎదుగుదల లోపాలతో మాతా శిశు మరణాలకు దారి తీస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత,పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. తాజా కూరగాయిలు,పండ్లు,పాలు,గుడ్లు, మరియు పోషక విలువలు కలిగినటువంటి చిరుధాన్యాలు తీసుకోవడం శ్రేయస్కరమని అన్నారు. గర్భవతులు, ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు ప్రోత్సహించకూడదని అన్నారు. ఇమినైజేషన్ మరియు టీకాలు వేయించుకోవాలని తెలియజేశారు. అనంతరం గర్భవతులకు బాలింతలకు ఎఫ్‌ఆర్‌సి ద్వారా టిహెచ్ఆర్ కిట్లను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జె .చెన్నమ్మ, ఎంపిటిసి జె.రాణి, ఎఎన్ ఎం, ఆశాలు రత్నమ్మ,జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్‌కె .మైమూన్, బి.పావని, జె ,కమలమ్మ, ఆయాలు మాదవి, ఎ.భవానీ, గ్రామస్తులు పాల్గోన్నారు.

## కావలిలో ఈ నెల 10వ తేది జాబ్‌మేళా

**కావలి రూరల్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీసు, సీడాప్ సంయుక్తంగా ఈ నెల 10వ తేది ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నేషనల్ అకాడమి ఆఫ్ కనస్ట్రక్షన్స్ (నాక్) కావలి ఆర్టీసి పక్కన వున్న ఓల్డ్ ఆర్‌అండ్‌బి ఆఫీసు బిల్డింగ్‌లో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎపిఎస్ఎస్‌డిసి జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వినీల్‌కుమార్, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వినయ్‌కుమార్, సీడాప్ జెడియం హైమావతి, నాక్ నెల్లూరు ఎడి ప్రశాంతిలు తెలియజేశారు. ఈ జాబ్‌మేళా నందు కెఎల్ గ్రూప్ అమెజాన్, క్రెడిట్ యాక్సస్ గ్రామీణ్ లిమిటెడ్, రిలయన్స్ రిటైల్ లిమిటెడ్, అమర్‌రాజా బ్యాటరీస్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగులు కల్పిస్తాయని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కావున జిల్లాలో వున్న ఎస్ఎస్‌సి నుండి డిగ్రీ(ఎనీ), ఐటిఐ, డిప్లమా చదివిన నిరుద్యోగ యువత ఈ జాబ్‌మేళాను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొనే యువతీ యువకులు ఆధార్‌కార్డు జెరాక్స్, బయోడేటా, రెస్యూమ్ తీసుకురావాలని కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నెం.7286822789, 7989613024లలో సంప్రదించాలని తెలిపారు.

## ఆటోవాలలు హద్దు మీరితే చర్యలు తప్పవు
## సిఐ శ్రీనివాసులరెడ్డి



బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త ఆటోవాలలు హద్దుమీవి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని సిఐ శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు.బుచ్చిరెడ్డిపాళెంలోని ఆటో స్టాండ్‌లలో ఉన్న ఆటో వాలలందర్ని ఆయన స్టేషన్‌కి పిలిపించి క్లాస్ పీకారు. ప్రతి ఒక్కరి డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబందించిన కాగితాలు తప్పకుండా తీసుకొని రావాలని చెప్పగా అందరు సంబందిత పత్రాలు తీసుకొని వచ్చారు. అలాగే ప్రతి ఒక్కరు ఆటో తోలే సమయంలో కాకి చొక్కా వేసుకోవాలని సూచించారు. ఆటోలలో ఓవర్ లోడు ఎక్కిస్తే వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఆటోలు రోడ్డుపైన ఇష్టానుసారంగా పెడితే వాహనాన్ని సీజ్ చేస్తామని అన్నారు. ఆటోవాలలు నిబంధనలు తప్పక పాటించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెంలోని పలు ఆటో స్టాండ్‌లకు సంబందించిన వారు ఉన్నారు.

## తూర్పుగోగులపల్లిలో
## ప్రమాదకరంగా కరెంట్ స్తంభం

**అల్లూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త**



అల్లూరు మండలంలోని తూర్పుగోగులపల్లి గ్రామంలో కరెంట్ స్తంభం ప్రమాదకరంగా తయారైందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల క్రితం ట్రాక్టర్ ఢీకొనడంతో కరెంట్ స్తంభం పూర్తిగా వాలిపోయి వుందని తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు కరెంట్ స్తంభానికి తాళ్లుకట్టి పడిపోకుండా తాత్కాలికంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. అయితే ఈ స్తంభం ఎప్పుడైనా పడిపోయే పరిస్థితి వుందని తెలిపారు. ఈ ప్రాంతంలో నిత్య రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. అంతేకాకుండా పశువులు కూడా ఆ ప్రాంతంలో వుంటాయన్నారు. కరెంట్ స్తంభం కూలిపోతే ప్రాణ నష్టం, పశునష్టం సంభవించే ప్రమాదం వుందని తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ ఎఇకి కూడా తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఆయన వచ్చి పరిశీలించి వెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. కావలి డివిజన్ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌కు కూడా వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. కూలేందుకు సిద్దంగా వున్న కరెంట్ స్తంభాన్ని తొలగించి అదే స్థానంలో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి ప్రజల్ని కాపాడాలని వారు వేడుకుంటున్నారు.

## వృద్ధులకు నిత్యవసర సరుకులు



**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త- వైద్యం** కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(దిపిఎంపీ అసోసియేషన్), రూడ్స్ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో పొదలకూరు రోడ్డు, గౌతం నగర్‌లోని హరిత వృద్ధాశ్రమంలో శుక్రవారం మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పీహెచ్‌పీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ వృద్ధులను ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వసుదైక కుటుంబం నుండి ఒంటరి కుటుంబ రావడం వలన వృద్ధులను అనాదాశ్రమాల పాలు చేస్తున్నారని ఇది చాలా ఆవేదన కలిగిస్తుందన్నారు. ఇంట్లో పెద్దవాళ్లు లేకపోవడం వల్ల పిల్లలలో నైతిక విలువలు కోల్పోయి అఘాయిత్యాలకు, ఆకృత్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. మనం మన తల్లిదండ్రులను చూస్తేనే మన పిల్లలు మనల్ని చూస్తారన్న జ్ఞానం నేటి తరంలో పెంపొందాలని ఆయన కోరారు. ఇతర దేశాల వలనే మన దేశంలో కూడా ప్రభుత్వాలు వృద్ధులను ఆదరించేటందుకు ప్రత్యేక చట్టాలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌పీ ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కుడుముల సుబ్బారావు, విశ్రాంత ఏఎస్పై మహబూబ్ భాషా, రహమాన్, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి అందరూ కృషి చేయాలి



**అనుమసముద్రంపేట, సెప్టెంబర్6ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండల అబివృద్ధికి ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు అందరూ కలసి కృషి చేయా లని మండలాధ్యక్షురాలు బి.పద్మజారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన ఏఎస్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఎంపిఇప మాట్లాడుతూ పార్టీలు ఏదైనా మండల అభివృద్ధికి అందరూ కృషి చేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎంపిడిఒ శ్రీనివాసులు ప్రసంగిస్తూ గ్రామంలో పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు కృషి చేయాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని అలాగే చెత్త సంపద కేంద్రాలను అక్టోబరు 2వ తేదీలోగా అభివృద్ధి పరచాలని కోరారు. ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ , ఉపాదిహామీ పథకం, విద్యాశాఖ, ఇరిగే షన్, గృహనిర్మాణం, ఐసిడిఎస్ పై పూర్తి సమీక్షా సమావేశం నిర్వహించారు. తహసిల్దార్ రామకృష్ణ, పిఆర్ఎఇ ఖాదర్‌మస్తాన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ బ్రహ్మ య్య, ఇరిగేషన్ అధికారులు మంజుల , నాగవినుత తదితరులుపాల్గొన్నారు.

## పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి



**ఇనమడుగు( కోవూరు), సెప్టెంబరు 6 ప్రభాతవార్త** : గర్భవతులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలశుక్రవారం పౌష్టికాహార వారోత్సవాల సందర్భంగా గర్భవతులకు ఐసీడీఎస్ ద్వారా పౌష్టికాహర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం అందించిన కిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. గ్రామాల్లో లభించే ఆకుకూరలు, గుడ్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకంవైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తల్త ఉన్నారు.

## అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య కళ్యాణ మండపంలో భారత కమ్యూనిస్టు పార్టీ నెల్లూరు నగర కమిటీ పరిధిలోని శాఖలతో శుక్రవారం మహాసభలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు పతాకావిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టి అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఎర్రజెండాను సీపీఎం నెల్లూరు నగర కార్యదర్శి కె. శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల కాలంలో నివాస ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలు , కార్మికులు ఎదుర్కొంటున్న పలు విషయాలపై ఈ మహాసభలో సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. నిరుద్యోగం పెరిగి పనులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా చాలీచాలని జీతాలతో కుటుంబ అవసరాలు తీరక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నివాస ప్రాంతాల్లో ఆశించిన మేర మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో సమస్యల పరిష్కారం కోసం మరింత ఉధృతంగా ఉద్యమాలు, భూ పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. సీపీఎం నిర్వహించే ఉద్యమాలు, పోరాటాలకు ప్రజలు మద్దతునిచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ మహాసభలు అక్టోబర్ 5వ తేది లోపల పూర్తిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కార్యవర్గ సభ్యులు జి. నాగేశ్వరరావు, పి. సూర్యనారాయణ, మూలం ప్రసాద్, రైల్వే గూడ్స్ షెడ్ శాఖ కార్యదర్శి వేణు, లక్ష్మయ్య, వెంకటరత్నం, గోపి, శంకరయ్య, తదితరులు ఉన్నారు.

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులే కీలకం



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే ఉపాధ్యాయులే కీలకమని అపస్మా రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు నేతాజీ సుబ్బారెడ్డి అన్నారు. కోవూరులోని పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం అపస్మా ఆధ్వర్యంలో కోవూరు, కావలి నియోజకవర్గాలకు సంబంధించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు కార్యక్రమాన్ని కోవూరు నియోజకవర్గ అధ్యక్షులు దయాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ప్రధానంగా విద్యార్థులకు తల్లిదండ్రుల తర్వాత గురుస్థానం ఉపాధ్యాయులే అన్నారు. విద్యార్థులకు గురువును మించిన దైవం లేదని, విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి ఆదర్శపౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత వారిదేనన్నారు. అవార్డు తీసుకుంటున్న ఉపాధ్యాయులు విధి నిర్వహణలో అంకితభావం చూపుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రాథమిక దశ నుంచి విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్, కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, కోశాధికారి కృష్ణారావు, కృష్ణచైతన్య కాలేజీ డైరెక్టర్ రాణా ప్రమోద్‌రెడ్డి, వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ కోడూరు రాధికారెడ్డి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గంలోని 31 పాఠశాలల నుంచి 65 మంది ఉత్తమ ఉపాధ్యాయులను, కావలి నియోజకవర్గం నుంచి 9 పాఠశాలల నుంచి 20 మంది ఉత్తమఉపాధ్యా యులను అపస్మా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. రెండు నియోజకవర్గాల పరిధిలోని 40మంది కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన ప్రాంతాల్లో ఉన్న గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరు మండలం గంగవరం పంచాయతీ పరిధిలో శుక్రవారం పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు కావాల్సిన విద్యను ఆట పాటలతో అందిస్తున్నారని, దీనిని తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని తమ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలు అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడమే కాకుండా గర్భవతులు, బాలింతలు గ్రామాల్లో లభించే ఆకుకూరలు, పండ్లు కూరగాయలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, సూపర్‌వైజర్ ప్రసన్న, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## పారదర్శకంగా విధులు నిర్వహించాలి



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** : కోవూరులోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో ఉన్న సహకార పంచధార కర్మాగార ప్రాంగణంలో త్వరలో ప్రభుత్వం ద్వారా ఇసుక డంప్ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో కోవూరు మండలానికి సంబంధించిన సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లను మూడు షిఫ్ట్‌లుగా బాధ్యతలు చేపట్టేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఎంపీడీవో శ్రీహరి షుగర్ ఫ్యాక్టరీ ప్రాంతానికి వెళ్లి సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేకంగా చర్చించారు. చేపట్టే విధులను బాధ్యతగా, పారదర్శకంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. పెన్నానది ప్రాంతంలో ఏర్పాటు చేసి ఉన్న రహదారి ప్రాంతాన్ని కూడా ఆయన పరిశీలించారు.

## పౌష్టికాహారం విషయంలో నిర్లక్ష్యం వద్దు



**గుమ్మలదిబ్బ( కోవూరు,) సెప్టెంబరు 6 ప్రభాతవార్త** : అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసు కోవాలని , ఈ విషయంలో నిర్లక్ష్యం చూపితే అనేక ప్రమాదాలు కొని తెచ్చుకునే పరిస్థితి ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. కోవూరులోని గుమ్మలదిబ్బ లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ మాసోత్సవాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు తప్పనిసరిగా గ్రామాల్లో దొరికే ఆకుకూరలు, గుడ్లు, పాలు ఎకునకవగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలు అందిస్తున్న పౌష్టికాహార కిట్లలోని వస్తువులను తప్పనిసరిగా వారు భుజించాలన్నారు. అనంతరం తక్కువ ఖర్చుతో తయారు చేసే పౌష్టికాహారంపై గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు ఉన్నారు.

## పేదలకు గణేష్ మట్టి విగ్రహాల పంపిణీ



**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త- వైద్యం** కూటమి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని స్థానిక సీఆర్పీ డొంక పరిసర ప్రాంతాలలో వీపీఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, నెల్లూరు హబ్ అధినేత అరవిందరెడ్డి ఆధ్వర్యంలో పేదలకు 150 విఘ్నేశుడి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీపీఆర్ యువసేన ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నగర వ్యాప్తంగా నిర్వహిస్తామని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని, వీపీఆర్ యువసేన తరపున రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుధీర్, సునీల్, బాబి, సురేష్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నవీన్, హరికృష్ణ, సన్నీ, వీపీ ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కోనేటిమిట్ట అంగన్ వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు.ఈకార్యక్రమం సూపర్‌వైజర్ శంకుతల నేతృత్వంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భవతులకు ,బాలింతలకు వారు పలు సూచనలు చేశారు. బరువు తక్కువ ఉన్న పిల్లలు తీసుకోవలసిన ఆహారం గురించి వివరించా రు. ఇమినైజేషన్,హెల్త్‌చెకప్,మదర్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్‌కార్డు,ప్యామిలి ప్లానింగ్ గురించి ఎంఎస్‌కె లక్ష్మి, ఎఎన్ఎం రమాదేవి వివరించారు. పౌష్టికాహార స్టాల్ ఏర్పాటుచేశారు. ఆషా వర్కర్లు నాగే శ్వరీ, గర్భవతు లు,తల్లులు పాల్గోన్నారు.

## వినాయక పూజా సామాగ్రి అంగళ్లతో
## కిటకిటలాడిన కావలి ట్రంకురోడ్డు



కావలి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త వినాయక చవితి పర్వదినం సందర్భంగా పూజా సామాగ్రి అంగళ్ళతో కావలి ట్రంకురోడ్డు కిటకిటలాడిపోతుంది. నిత్యం ట్రాఫిక్‌తో సతమతమవుతున్న ఈ రోడ్డులో చవితి పూజా సామాగ్రి అంగళ్ల చోటుచేసుకోవడంతో శుక్రవారం ఉదయం నుంచి రాకపోకలకు ఇబ్బందిగా మారాయి. కావలి పట్టణ పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి కోర్టు సెంటర్ వరకు వినాయక చవితి విగ్రహాలు, పూజా సామాగ్రితో రోడ్డుకు ఇరువైపుల ఏర్పాటు చేయడంతో వాహనాలు ఎంతో కష్టతరంగా రాకపోకలు సాగించాల్సి వస్తుంది. పాదచారులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఈసారి ముందు రోజు నుంచే పూజా సామాగ్రి అంగళ్లు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ కష్టతరంగా మారింది.

## పౌష్టికారం తీసుకుంటే రక్తహీనత దరిచేరదు



**జలదంకి, సెప్టంబర్6, ప్రభాతవార్త:** గర్భిణీలు మంచి శక్తివంతమైన పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనత అన్నది దరిచేరదని తద్వార పుట్టే బిడ్డ ఆరోగ్యకరంగ దృడంగ వుంటారని ఐసిడిఎస్ వింజమూరు ప్రాజెక్టు సిడిపిఒ పద్మజాకుమారి పేర్కొన్నారు.పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగశుక్రవారం జలదంకి మండలం చినక్రాక ఎస్‌సి అంగన్‌వాడి కేంద్రంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగ సిడిపిఒ మాట్లా డుతు పోషకాహార ఆవశ్యకతను గూర్చి ప్రతి ఒక్కరు సమగ్రంగ తెలుసుకొని వుండాలన్నారు.సరైన ఆహారం తీసుకోకుండ నిర్లక్ష్యం వహిస్తే రక్తహీనత పొంచివుంటుందని కావున గర్భం దాల్చిన వారు క్రమం తప్పక దగ్గరలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలకు వెళ్ళి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడమే కాకుండ డాక్టర్లు సూచించిన మందులు వాడాలన్నారు.అలాగే టీకాలు సకాలంలో వేయించుకోవాలని తెలిపారు.పుట్టిన బిడ్డకు తల్లిపాలే అత్యంత శ్రేయస్కరమని వివరించారు.అదే సమయంలో అనుబంధ పోషకాహారాన్ని అందిస్తు బిడ్డ ఎదుగుదల బాగా ఉండేలా చూసుకోవాలన్నారు.అంగన్‌వాడి సెంటర్‌లలో సరఫరాచేసి ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.పిల్లల్ని క్రమం తప్పక కేంద్రాలకు పంపించాలని తెలిపారు.అదేసమయంలో పరిసరాల పరిశుభ్రతపై దృష్టిపెట్టి తగు విదంగ మసలుకోవాలని అన్నారు.బిడ్డకు రెండేళ్ళు నిండేవరకు అన్ని జాగ్రత్తలు తీసుకొంటే ఎలాంటి సమస్యలు లేకుండ సంతోషంగ వుంటారన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ హైమావతిఅంగన్‌వాడి కార్యకర్త కె వరలక్ష్మి,మహిళా పోలీస్,ఎఎన్ఎం,ఆశావర్కర్లు ,తల్లులు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

గట్టుపల్లి చింతలపాళెంలో...జలదంకి మండలం గట్టుపల్లి చింతలపాళెం ప్రధాన అంగన్‌వాడికేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు శుక్రవారంనిర్వహిం చారు. పలువురు తల్లులు,గర్భవతులు హాజరైన ఈకార్యక్రమంలో ఫౌష్టికాహార విశిష్టతను గూర్చి సూపర్‌వైజర్ రాజేశ్వరి వివరించారు. ఈకార్యక్రమంలో కార్యకర్తలు కామేశ్వరి,భానుమతి,వరలక్ష్మి,సునీతాకుమారి పాల్గొన్నారు.

## పౌష్టికాహారం ద్వారా ఆరోగ్యవంతమైన శిశువులు



**తాతిపల్లి(రాపూరు),సెప్టంబరు6ప్రభాతవార్త** గర్భవతులు మంచి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వవచ్చునివేపినాపి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సౌజన్య తెలిపారు. పౌష్టికాహార మాసాత్సో వాలలో బాగంగా శుక్రశారంశానాయపాళెం పంచాయితీ పరిధిలోని తాతిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూపర్ వైజర్ సౌజన్య గర్భవతులకు,బాలింతలకు పౌష్టికాహరంతీసుకోవడం వల్ల కలిగే లాభాలను, పౌష్టికాహార లోపం వల్ల కలిగే వ్యాధులుపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శకుంతలమ్మ,సుప్రజ,రేణుక,ఆరోగ్య కార్యకర్త,అశా కార్యకర్త,పలువురు గర్భవతులు,బాలింతలు తదితరులున్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని వ్యక్తికి గాయాలు

**ఉదయగిరి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన ఉదయగిరి నుండి బండగాని పల్లెకు వెళ్లే ఘాట్ రోడ్డులో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని చెర్లోపల్లి కి చెందిన కేశవులకు కాలు విరిగింది.అటుగా వెళుతున్న స్థానికులు ప్రమాదాన్ని గమనించి గాయపడిన కేశవాలను ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు రెండు బైకులు ఢీకొన్ని ఈ ఘటనలో కేశవులు కుడికాలు విరిగి తీవ్ర రక్తస్రావం జరగడం జరిగిందని డాక్టర్లు తెలిపారు.

## బాలికోన్నత పాఠశాలలో జెడ్పీ చైర్‌పర్సన్



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనా థమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠ శాలను శుక్రవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పరిశీలన చేపట్టారు. ఈ పాఠశాలలో విద్యార్థి నుల కు ఆశించిన మేర మరుగుదొడ్లు లేవ ని, దీంతో పాటు ప్రహరీ గోడ పలు ప్రాంతాల్లో గతంలో కురిసిన అకాల వర్షాలకు పడిపోయిందని వీటి అబి. వృద్ధికి గానూ జిల్లా పరిషత్ సీఈవో కన్నమనాయుడుతో కలిసి ఆమె నిశిత పరిశీలన చేపట్టారు. గత మూ డు సంవత్సరాలుగా తాను చైర్మన్‌గా ఉన్నా.. ఈ పాఠశాలకు సంబంధించి ఇన్ని సమస్యలు ఉన్నాయని, ఎవరూ తన దృష్టికి తీసుకురాలేదన్నారు. ప్రస్తుతం పడిపోయిన ప్రహరీ గోడ ప్రాంతంలో నూతన ప్రహరీ గోడ ఏర్పాటుకు, అదేవిధంగా విద్యార్థులకు సంబంధించి మరుగుదొడ్లుకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పాఠశాల తమది అనే భావన ఉపాధ్యాయులతో పాటు ప్రతి విద్యారిలో ఉండాలన్నారు. ఆమె పాఠశాలకు సంబంధించిన మరుగుదొడ్లు, పడిపో యిన ప్రహరీ గోడ ప్రాంతాలను అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను నిశిత పరిశీలన చేపట్టారు. ఆమె వెంట ఎంపీడీవో శ్రీహరి, పంచాయతీ రాజ్ , ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈలు పరమేశ్వరలింగం, జగదీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి, మండల పరిషత్ అధ్యక్షురాలుటి. పార్వతి, జెడ్పీటీసీ స భ్యురాలు శ్రీలత, ఫిజికల్ డైరెక్టర్ దేవిక, పీఈటీ వెంకట సుబ్బమ్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.







## జాబ్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలి



**సైదాపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పని కల్పించి వారికి గిట్టుబాటు వచ్చేలా ఉపాధి పనులు చేయించాలని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ తెలిపారు. మండల పరిధిలోని పాలూరు పంచాయతీ పరిధిలో ఉపాధి పనుల ద్వారా చేస్తున్న పంట కాలువ, పూడిక తీత పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. మా ట్లాడుతూ ఉపాధి పథకంపై లబ్దిదారులకు అవగాహన కల్పించి పనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొలతల ప్రకారం పని చేయించి కూలీలకు గరిష్ట కూలి పొందేవిధంగా పని కల్పించాలని ఆయన అన్నారు. ఆయనతో పాటు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కీర్తిపాటి రాజశేఖర్‌రాజు, ఏపీవో చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి మాధవిలత, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.







## వీఆర్ శారీహౌస్ ఆద్వర్యంలో మట్టి విగ్రహాలు పంపీణి



**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** వినాయక చవితి పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్ సెంట ర్‌లో వీఆర్ శారీహౌస్ ఆద్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపీణి చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వింజం నవీన్ మాట్లాడుతు పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మట్టి విగ్రహాలను పూజించాలని ఆయన చెప్పారు. కాలుష్య రహిత వినాయక చవితిని చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం టౌన్‌లో సుమారు 3 వందల మట్టి విగ్రహాలను పంపీణి చేసినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వింజం మహేష్‌నాయుడు తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో కొత్తసత్రం విద్యార్థులు ప్రతిభ



**కావలి రూరల్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన 3ఎ సైడ్ వాలీబాల్ రాష్ట్ర స్థాయి అండర్-14,17 బాలబాలికల పోటీలలో కావలి రూరల్ మండలం కొత్తసత్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నెల్లూరు జిల్లా 3ఎ సైడ్ వాలీబాల్ బాలుర జట్టు అండర్-17లో రెండవ స్థానం, అండర్-14లో మూడవ స్థానంలో సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసరావు, పిడి మురళి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు క్రీడా విద్యార్థులను అభినందించారు.

## చుంచులూరు వాసికి అరుదైన పురస్కారం



**మర్రిపాడు, సెప్టెంబర్6ప్రభాతవార్త:** మండలంలోని చుంచులూరు గ్రామానికి చెందిన ప్రముఖ నేపథ్య గాయకుడు వనం విఠల్‌కుమార్‌కు అరుదైన పురస్కారం లభించింది. భారత్ వికాస్ పరిషత్ వారు సంగీత రంగంలో చేసిన సేవకు గాను గురు వందనం - చాత్రాభినందనం కార్యక్రమంలో భాగంగా ప్రశంసా పత్రం , మెమెంటోతో విఠల్‌ను ఘనంగా సత్కరించారు. ఈయన నేపథ్య గాయకుడిగా పైసా , రౌడి, రొమాన్స్ చిత్రాల్లో పాడిన పాటలకు మంచి ఆదరణ లభించింది. ప్రస్తుతం ఈయన నేపథ్య గాయకుడిగా పలు చిత్రాలకు పాటలు పాడుతూనే హైదరాబాదులో సంగీత శిక్షణా సంస్థను స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు సంగీత జ్ఞానాన్ని అందిస్తున్నారు. విఠల్ గురుపూజోత్సవ సన్మానాన్ని పొందడం పట్ల గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై రైతుల్లో అవగాహన పెంచాలి



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించిన గ్రామాల్లో పాడి రైతులకు ప్రస్తుతం సీజన్‌లో వచ్చే వ్యాధులపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా సంబంధిత పశు వైద్యులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో శుక్రవారం సబ్ డివిజన్ పరిధిలోని పశు వైద్యులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పాడి పశువులకు వేస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టడమే కాకుండా రైతుల్లో మేలుజాతి పశు ఉత్పత్తిపై దృష్టి పెట్టేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా అంబులెన్స్ సేవలపై కూడా పాడి రైతులకు అవగాహన కల్పించి అవి సద్వినియోగం అయ్యేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్ ప్రీతి సాల్మన్, డాక్టర్ షబానా, డాక్టర్ వాణి శంకర్, ఎల్ఏఎస్ సజ్జాద్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

## వైభవంగా అష్టోత్తర నామ పూజలు



**కోవూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో స్వామివారి నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం రాఘవాచార్యులు, శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, అష్టోత్తర నామ పూజా కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లంకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు. ఉభయకర్తలుగా కీలుకుప్ప రమేష్, సరిత దంపతులు వ్యవహరించారు. ఈ కార్యమ్రంలో ఆలయ నిర్మాణకర్త దండి సురేష్, కుటుంబ సభ్యులు, భక్తులు ఉన్నారు.

## మనసున్న మహారాజు ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**ఉదయగిరి,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తెలుగుదేశం పార్టీ క్రైస్తవ పార్లమెంట్ విభాగ అధ్యక్షులు డాక్టర్ బిషప్ ఓబులాపురం దేవ ప్రసన్న విలేకరులతో మాట్లాడుతూ ఏదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధువుడని సేవా గుణం ఉన్న మంచి మనిషిని ఉదయగిరి నియోజకవర్గానికి అలాంటి వ్యక్తి శాసనసభ్యులుగా రావడం ప్రతి ఒక్కరికి ఆనందమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. విజయవాడ వరదలలో ప్రజలను ఆదుకుంటూ నిత్యవసర సరుకులు వారికి అందిస్తూ వారి కష్టసుఖాలు పాలుపంచుకుంటూ గత ఐదు రోజుల నుండి అహర్నిశలు పాటుపడుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రస్తుత రాజకీయాలల్లో విభిన్నమైన వ్యక్తి కొని ఆడారు. అంతేకాకుండా సెప్టెంబర్ 12వ తేదీ వింజమూరులోని కన్వెన్షన్ హాలులో ఎంపీ వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలుగుదేశం పార్టీకార్యకర్తలకు ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించడంలో ఎన్న లేని కృషి చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు నియోజకవర్గ నల్లమల నుండి తెలుగుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరు అవ్వాలని ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరిని ఆహ్వానించారు.

## కందుకూరు నియోజకవర్గ ప్రజలకి వినాయక చవితి శుభాకాంక్షలు



**కందుకూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** మన మొదటి పూజలన్నీ గణనాథుడికే. విఘ్నాలను తొలగించే ఆ వినాయకుడి ఆశీస్సులతో మీరు చేపట్టే ప్రతి పని సంపూర్ణంగా విజయవంతం కావాలని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు. శుక్రవారం ఆయన వినాయక చవితి పర్వదిన సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఏకదంతుడి కృషితో ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండాలని, క్షేమ స్థైర్య ఆయురారోగ్యాలను బొజ్జగణపయ్య మీకు చేకూర్చాలని, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సవాలతో భక్తి శ్రద్దలతో పండుగను జరుపుకోవాలని తెలియజేశారు.

## యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో జీనియస్ 3.0 క్విజ్ కార్యక్రమం



**నెల్లూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో కోలాహలంగా యు జీనియస్ 3.0 క్విజ్ కార్యక్రమం దేశ వ్యాప్త విద్యార్థుల ప్రతిభ పాటవాల అన్వేషణ , నైపుణ్యాల గుర్తింపుకే టీవీ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు వరుసగా మూడో సంవత్సరం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిం చడం జరిగింది. స్థానిక సీఎస్ఆర్ కళ్యాణ వేది క ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా 6 జిల్లాల నుండి 1000 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ బిందు మీనన్ హాజరయ్యారు. ఈ క్విజ్ కార్యక్రమం గురిం చి అధ్యక్షులు మాట్లాడారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెల్లూరు రీజనల్ హెడ్ శ్రీ ఎస్ రాజశేఖర్ డిప్యూటీ రీజనల్ హెడ్ శివశంకర్, వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. మొట్టమొదటి సారి నెల్లూరులో జరుగుతున్న ఈ ఫ్రోగ్రామ్‌లో గెలిచిన విద్యార్థులు తదుపరి రౌండ్‌కి వైజాగ్‌కి వెళ్ళడం జరుగుతుంది. అక్కడ గెలిచిన వారికి ముంబైలో ఫైనల్స్‌లో పాల్గొనే అవకాశం దక్కుతోంది. ముంబైల్‌లో దేశ వ్యాప్తంగా జగరబోవు ఫైనల్స్‌లోగెలిచిన వారికి రెండు లక్షల రూపాయల నగదు పురస్కారంతో పాటు జీనియస్ 3.0 టైటిల్ కూడా దక్కుతుందని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి యూనియన్ బ్యాంకు వారు ప్రశంసా పత్రాలు, కిట్ బ్యాగ్‌లు అందజేశారు. యాజమాన్యానికి ప్రాంతీయ మేనేజర్ ఏ.రాజశేఖరం ధన్యవాదాలు తెలిపారు.

## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



**విడవలూరు,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** మండలంలో ప్రజలు వినాయక చవితి సర్వదినం వేడుకలు ఘనంగా జరుపుకోవాలని చౌకచర్ల మాజీ సర్పంచ్లు సమాధి శ్రీనివాసులు,సమాధి కృష్ణవేణి కోరారు. అదేవిధంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు,శ్రేయోభిలాషులు పండుగ వేడుకల్లో అన్ని కుటుంబాలు కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని వినా యక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాలికల పాఠశాలను పరిశీలించిన జడ్పీ చైర్మన్



**బుచ్చి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని బి. బి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ పరిశీలించారు. పాఠశాలలో ఉన్న వసతులపైన ఆమె ఆరా తీశారు. మధ్యహ్నా బోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పాఠశాలలో మౌళిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ప్రహరి గోడ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేయడం జరిగిందని చెప్పారు. పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలకు సంబందించిన వసతుల కోసం వారి సొంత నగదుతో 30 అంకణాలు స్థలం కొనుగోలు చేయడం అభినందనీయమని అన్నారు. ఆర్‌ఓ ప్లాంట్ కావాలని చైర్మన్ దృష్టికి తీసుకొని వెళ్ళగా వెంటనే ఆమె స్పందించారు. వెంటనే పాఠశాలకు 15 వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించాలని సిఇఓ కన్నమనాయుడ్ని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆమె వెంట ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,ఎంపిడిఓ నరసింహరావు, ఉపాధ్యాయులున్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- మట్టితో చేసిన విగ్రహాలనే పూజిద్దాం - పర్యావరణాన్ని రక్షించుకుందాం

- ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాలు ముద్దు

- మండల పార్టీ అధ్యక్షులు వేముల, మాదాల, జనిగర్ల, దామాల సూచన



**కందుకూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** పర్యావరణాన్ని కాపాడేందుకు, మట్టితో తయారు చేసిన గణపతిని పూజిచాలని మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, మాదాల లక్ష్మీ నరసింహం(చిన్నా), జనిగర్ల నాగరాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావులు శుక్రవారం ఓ సంయుక్త ప్రకటనలో నియోజకవర్గ ప్రజలను కోరారు. నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి గణపతితో వినాయక చవితి విశిష్టతను పెంచేలా మనమందరం సమిష్టిగా కృషి చేయాలని, సహజ రంగులతో తయారు చేసిన మట్టి వినాయకుని విగ్రహాలను పూజించాలన్నారు. కృత్రిమంగా లభించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాల వలన పర్యావరణానికి హానికరమని, హానికర రసాయనాలతో తయారు చేసిన గణపతిని నిమజ్జనం చేయడం వలన జలవనరులు కాలుష్యానికి గురి కావడం జరుగుతుందని, వీటి వలన జల వనరుల నాణ్యత తగ్గడంతో పాటు వృక్ష, జంతు జీవనంపై ప్రభావం కలుగుతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో జిప్సం, గంధకం, మెగ్నీషియం వంటి హానికర రసాయనాల వలన నీరు కాలుష్యం అవుతుందని, ఆ నీటిని మనం వినియోగించడం ద్వారా ఊపిరితిత్తులతో పాటు చర్మ, రక్త, కంటి సంబంధిత వ్యాధులు, ఇతర సమస్యలు వస్తాయన్నారు. విగ్రహాల తయారీకి సహజసిద్దమైన రంగులను, ప్రకృతితో తయారయ్యే పత్తి, నారా వంటి పదార్థాలను వినియోగించుకోవాలని పర్యావరణ పరిరక్షణ వలన రానున్న భావితరాలకు మంచి వాతావరణం అందజేయగలమన్నారు.

## మాజీ ఎంపిపి మునగపాటి సుబ్బరాజు మృతి తీరని లోటు

**అనంతసాగరం,సెప్టెంబర్6ప్రభాతవార్త:** అనంతసాగరం మండల తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు , మాజీమండలాధ్యక్షులు మునగపాటి వెంకటసుబ్బరాజు అనారోగ్యంతో మృతిచెందడం పట్ల రాష్ట్ర దేవాదాయ , ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతసాగరం మండలంలో తెలుగుదేశంపార్టీకి క్రియాశీలకంగా పనిచేసిన వెంకటసుబ్బరాజు మృతి పార్టీకి తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు విజయవాడనుండి మంత్రి ఆనం తెలిపారు.

## మోపూరు శ్రీ చైతన్యలో వినాయక చవితి ముందస్తు వేడుకలు



**అల్లూరు, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నార్తు మోపూరులోని శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం హైస్కూలులో విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది ముందస్తు వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక పూజలు, ప్రార్ధనా గీతాలు, వినాయక వేషదారణలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు భక్తిశ్రద్దలతో సాంప్రదాయాలను పాటిస్తూ వినాయక చవితిని జరుపుకోవాలని కోరారు. పర్యావరణ కోసం మట్టి వినాయక ప్రతిమలను ఉపయోగించి పండుగ జరుపుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఖాజారంతుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో వినాయక చతుర్ధి వేడుకలు



**కావలి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** కావలి పట్టణ సమీపంలోని గౌరవరంలో వున్న ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలులో శుక్రవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మట్టి తయారు చేసిన వినాయకుడికి విశేష పూజలు నిర్వహించారు. విద్యార్థులు అన్ని రకాల పిండి వంటలతో విఘ్నేశ్వరుడికి మహానైవేద్యం సమర్పించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు హోరెత్తాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఇంటి వద్ద మట్టి ప్రతిమలతోనే పూజ చేస్తామని పర్యావరణ పరిరక్షణకు పాటుపడతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఆర్ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ ఆదిలక్ష్మి దంపతులు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.